షడ్రుచుల సమ్మేళనం..
ఉగాది పర్వదినం

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు కనుల పండువగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రజలు తమ ఇళ్లల్లో పూజలు చేసి ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించారు. స్నేహితులు, బంధువులు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


శ్రీ బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


పంచాగ పఠనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాములుగుప్తా, సంఘం ప్రతినిధులు


వేడుకల్లో జియాగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి, శ్రీనివాస్ గుప్తా


రక్షాపురం శివాలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న పూజారీ నేతి మాధవశర్మ


చార్మినార్ గాంధీనగర్‌లో...


పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర


శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద..


ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకటేశ్


గోల్కొండలో..


పూజలు నిర్వహిస్తున్న పర్వతాల రాజేందర్


ఉగాది తెలుగు కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న వక్తలు


ఏక్తా జనశక్తి ఫౌండేషన్ కేంద్రంలో..

పురస్కారాల ప్రదానం


పురస్కార గ్రహీతలతో ప్రకాష్ ముదిరాజ్ తదితరులు

గన్‌ఫౌండ్రీ: సమాజంలో పురస్కారాలు బాధ్యతను పెంచడంతో పాటు స్ఫూర్తిని నింపుతాయని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో మెగా సిటీ నవకళావేదిక, మదర్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురికి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలు ఇవ్వడం వల్ల వారికి మరింత ప్రోత్సాహం కలుగుతుందన్నారు. అంతకు ముందు చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, కేంద్ర సెన్సార్ బోర్డు సలహామండలి సభ్యులు ఎస్.బి.రామ్, సంస్థ అధ్యక్షులు మల్లికార్జున్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి



గోల్కొండ: నాయకులు ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఉండాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్‌నసీరుద్దీన్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు వేగంగా, నాణ్యత లోపించకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

హైదరాబాద్ స్థానంలో కచ్చితంగా బీజేపీ గెలవాలి


కార్వాన్‌లో ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో మాధవీలత, రాంనరేష్ తివారి

లంగర్‌హౌస్: ఈ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానంలో కచ్చితంగా బీజేపీ గెలవాలని ప్రధాని మోదీ ఆశిస్తున్నారని జాతీయ బీజేపీ కిసాన్ మోర్చా రాజస్థాన్ రాష్ట్ర ఇన్‌చార్జి రాంనరేష్ తివారి అన్నారు. సోమవారం రాత్రి లంగర్‌హౌస్‌లోని శిశుమందిర్ పాఠశాలలో కార్వాన్ నియోజకవర్గంలో ఛాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంనరేష్ తివారి మాట్లాడుతూ.. ఈసారి నారీ శక్తిని హైదరాబాద్‌లో పోటీకి అవకాశం అనేది సామాన్యమయిన నిర్ణయం కాదన్నారు. సామాజిక మార్పు, ముఖ్యంగా మహిళల్లో చైతన్యం, అందరి అభివృద్ధి కోసం మాధవీలత చేస్తున్న కార్యక్రమాలు అమోఘం అన్నారు. అనంతరం మాధవీలత మాట్లాడుతూ.. అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళితే విజయం సునాయసం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి అమర్‌సింగ్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, నాగేంద్రప్రకాష్ రెడ్డి, సుగంధపుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



గౌలిపురా: పార్లమెంటు ఎన్నికలు, రంజాన్, శ్రీరామ నవమి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ మండలం అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్ సూచించారు. పార్లమెంటు ఎన్నికలు, రంజాన్, శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్‌మార్చ్ శాలిబండ రాజేశ్ మెడికల్ హాల్, బేలా కోవా, శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, మొఘల్‌పురా వాటర్ ట్యాంక్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ..ఎన్నికలు, ఉత్సవాల సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఛత్రినాక డివిజన్ సీహెచ్.చంద్రశేఖర్, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, ఎస్సైలు సిహెచ్. నరేశ్, యాదయ్య, ఏఎస్సైలు రంగనాయకులు, ఖాదర్ ఖాన్ పాల్గొన్నారు.

నాంపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌లాల్



నాంపల్లి: నియోజకవర్గం టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎస్.లక్ష్మణ్‌లాల్ నియమితులయ్యారు. ఖైరతాబాదు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుణీత్‌కుమార్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకపు ఉత్తర్వుల ప్రతిని సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ ఫిరోజ్ ఖాన్ చేతుల మీదుగా అందుకున్నారు. లక్ష్మణ్‌లాల్ మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకం ఉంచి నాంపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు.

నియామకం


ప్రభు పూజారిని అభినందిస్తున్న దేవర శ్రీనివాస్

గోల్కొండ: తెలంగాణ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శిగా గుడిమల్కాపూర్‌కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు ప్రభు పూజారి నియమితులయ్యారు. ఈ మేరకు మోర్చా అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆఫీస్ సహ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సీనియర్ బీజేపీ నాయకుడు, హైదరాబాద్ పార్లమెంటు పబ్లిక్‌సిటీ విభాగం ఇన్‌చార్జి దేవర శ్రీనివాస్ మంగళవారం ఆయనను అభినందించారు.

బాలుడి అదృశ్యం


సాయిపవన్

అబిడ్స్: మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 ఏళ్ల బాలుడు అదృశ్యమయ్యాడు. బాలాజీ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సాయి పవన్ (14) సీతారామ్‌బాగ్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఈనెల 6న అదృశ్యమైన తమ బాలుడి ఆచూకీ కోసం మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అస్లాం మిస్సింగ్ కేసు నమోదు చేసి అతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. బ్లాక్ కలర్ ప్యాంట్, గ్రే కలర్ టీ షర్టు ధరించిన సాయిపవన్ ఆచూకీ తెలిస్తే మంగళ్‌హాట్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్.ఐ.అస్లాం కోరారు.

17న శ్రీరామ నవమి శోభాయాత్ర


కార్యాలయాన్ని ప్రారంభించిన గోవింద్‌రాఠి, మెట్టు వైకుంఠం తదితరులు

అబిడ్స్: భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున శ్రీరామ నవమి శోభాయాత్ర నిర్వహిస్తామని నిర్వాహకులు గోవింద్‌రాఠి, మెట్టు వైకుంఠం, శ్రీరామ్ వ్యాస్, మహేందర్ వ్యాస్ వెల్లడించారు. 17న శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కన్నుల పండువగా శోభాయాత్ర చేపడుతామన్నారు. కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, బీజేపీ అభ్యర్థి మాధవీలత, మోహన్‌గుప్తా, నారాయణ్ సర్దా, కరోడిమాల్ నర్సింగ్ పూర్యాలతో కలిసి సిద్దిఅంబర్‌బజార్ బహేతిభవన్‌లో భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..లక్షలాది మంది రామ భక్తులతో 17న సీతారామ్‌బాగ్ సీతారామ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు.

లష్కర్‌లో బీఆర్ఎస్‌దే విజయం


పద్మారావు గౌడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: ఈ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నుంచి బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను ఆయన కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నాంపల్లి నియోజకవర్గంలో కూడా అత్యధిక ఓట్లు పోలయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ లబ్ధిదారులంతా పద్మారావు గౌడ్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.

బీజేపీ విజయానికి కష్టపడి పని చేయాలి



దూద్‌బౌలి: పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి మనమంతా కష్టపడి పని చేయాలని హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలత అన్నారు. దూద్‌బౌలిలోని ఆర్య వైశ్య సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల ఓటర్లు తమ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.ఆనంద్‌గుప్తా, మహిళా మండలి అధ్యక్షురాలు క్రిష్ణవేణి, కె.సత్యం, సంతోష్, లక్ష్మీనారాయణ, సీతారాం, పద్మజ, స్వప్న, అరుణ, వెంకటాచలం పాల్గొన్నారు.

గాంధీపురా గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్



యాకుత్‌పురా: సుల్తాన్‌షాహి గాంధీపురా గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లేల లక్ష్మణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా భిక్షపతి, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా కిషోర్, గంగనామోని గజనంద్, కోశాధికారిగా ముచ్చటి ధన్‌రాజ్, కోటగిరి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా చర్మానీ రూప్‌రాజ్, మోకాళ్ల వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గంగాపుత్ర సంఘం పెద్దలు, మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం


గోల్కొండ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానిస్తున్న మైత్రి కమిటీ సభ్యులు

గోల్కొండ: ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం వల్ల ప్రజలకు, పోలీసులకు మధ్య సత్‌సంబంధాలు మరింత బలపడ్డాయని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు అన్నారు. పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం వల్ల ఎన్నో మంచి మార్పులు వచ్చాయని దీనిని మునుముందు కూడా కొనసాగిస్తామన్నారు. పీస్ అండ్ మైత్రి కమిటీ చైర్మన్ ఎస్.రాజువస్తాద్, ఆబిద్, పరమానందం, మిర్జా ఎక్బాల్ అహ్మద్, ఇలియాస్ ఆలీ, నర్సింగ్‌రావు, అమీదుద్దీన్ తహసీన్ ఉన్నారు.

తరావీలలో పాల్గొనడం దేవుడు ఇచ్చిన వరం

గోల్కొండ: రంజాన్ మాసం తరావీలలో పాల్గొనడం దేవుడు ఇచ్చిన వరమని జమాలికుంట జహంగీరి మసీదు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ అన్నారు. జహంగీరి మసీదులో తరావీ ప్రార్థనలు పూర్తయిన సందర్భంగా మసీదు ఇమామ్ జాఫర్‌బేగ్‌ను మంగళవారం మసీదులో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ చైర్మన్ మహ్మద్ నజీబ్ తదితరులున్నారు.


మసీదు ఇమామ్‌ను సన్మానిస్తున్న మహ్మద్ గౌస్, నజీబ్ తదితరులు

నూతన కమిటీ ఎన్నిక


మాట్లాడుతున్న అధ్యక్షుడు సూర్య ప్రకాశ్

గౌలిపురా: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బెరూన్ గౌలిపురా గంగపుత్ర సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోయిలకొండ సూర్య ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్మనీ కైలాష్, కోశాధికారిగా యెంగిలి రాజు, ముఖ్య సలహాదారులుగా కాల్చేటి సదానంద్, యెంగిలి శ్రీనివాస్ రావు, బిల్డింగ్ ఇన్‌చార్జిగా గుంటి కృష్ణ, ఉపాధ్యక్షులుగా గుడుమని ప్రవీణ్ కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అందరి సహకారాలతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు, సంఘం సభ్యులు అన్నారు.

వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



లంగర్‌హౌస్: రాములోరి వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. క్రోధి నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పురస్కరించుకొని మంగళవారం ఉదయం సీతారామ లక్ష్మణులకు పంచామృత ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో వేద పండితులు రాజనర్సింహచారి వసంత నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు.

మహేష్‌కుమార్ గౌడ్‌కు సన్మానం


మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మిత్రకృష్ణ, తూంకుంట అరుణ్‌కుమార్

అబిడ్స్: రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్రకృష్ణ, తూంకుంట అరుణ్‌కుమార్ ఘనంగా సత్కరించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మంగళవారం సత్కారం చేశారు. వారు మాట్లాడుతూ..ఈ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, ప్రగతి, అభివృద్ధితోనే అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో రెండు స్థానాలు బీజేపీ, మజ్లిస్ పార్టీలు చిత్తుగా ఓడడం ఖాయమన్నారు.

ఎండలు బాబోయ్..ఎండలు

- రంజాన్ మార్కెట్‌లో మధ్యాహ్నం పూట తగ్గిన వినియోగదారుల సందడి
- సాయంత్రం నుంచి మరుసటి రోజు తెల్లవారుజాము వరకు గిరాకీ
- నిర్మానుషంగా పాతబస్తీ అంతర్గత రోడ్లు

చార్మినార్: ఎండలు మండిపోతుండటంతో పాతబస్తీలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు నిర్మానుషంగా మారాయి. ఒకవైపు రంజాన్ మార్కెట్ కొనసాగుతున్నా.. పాతబస్తీని సందర్శించడానికి వస్తున్న సందర్శకులు చార్మినార్–మక్కా మసీదు ప్రాంగణంలోని నీడలో కొద్దిసేపు సేద తీరుతున్నారు. ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలోనే రంజాన్ మార్కెట్ కొనసాగుతోంది. అంతేకాకుండా చార్మినార్ టికెట్ కౌంటర్ వద్ద సందర్శకులు ఎండలోనే క్యూ కడుతున్నారు. అత్యవసర పనులపై ఇంటి నుంచి బయటకెళ్లే వారు తగిన ఏర్పాట్లు చేసుకుని వెళుతున్నారు.

తగ్గుతున్న గిరాకీ..

చార్మినార్–మక్కా మసీదు రోడ్డులో కొనసాగుతున్న రంజాన్ మార్కెట్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం 2–3 గంటల వరకు వినియోగదారులు తగ్గిపోయారు. అక్కడక్కడ మాత్రమే చిరువ్యాపారాలు కొనసాగుతున్నాయి. సాయంత్రం, రాత్రి వేళల్లో మాత్రమే రంజాన్ మార్కెట్ జోరుగా కొనసాగుతోంది. మధ్యాహ్నం ఎండలు అధికంగా ఉండడంతో వినియోగదారుల సందడి తగ్గింది. మధ్యాహ్నం పూట గిరాకీ తగ్గుతోంది. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు వాతావరణంలో కొద్దిగా వేడి తగ్గుతుండటంతో రోజంతా ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్న ముస్లిం ప్రజలు, వ్యాపారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. రంజాన్ మార్కెట్ లేని పాతబస్తీలోని ఇతర ప్రధాన రోడ్లన్నీ మధ్యాహం ఒంటిగంట నుంచి 3 గంటల వరకు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి.


చార్మినార్ కట్టడం వద్ద..

రంజాన్ మార్కెట్ చివరి రోజే కీలకం

- అనూహ్యంగా పెరగనున్న వినియోగదారుల తాకిడి
- చార్మినార్ పరిసరాలలో ఉచిత పార్కింగ్ సౌకర్యం
- అందుబాటులోకి 12 ఉచిత పార్కింగ్ స్థలాలు


పంచ్ మోహల్లాలో అందుబాటులో ఉన్న తాత్కాలిక ఉచిత పార్కింగ్

చార్మినార్: జుమ్మాతుల్ విధా ముగియడంతో ఈనెల 11న ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) పండుగను నిర్వహించడానికి ముస్లింలు సిద్ధంగా ఉన్నారు. దీంతో రంజాన్ మార్కెట్ చివరి రోజు వినియోగదారులతో సందడిగా మారనుంది. ఊహించని విధంగా చార్మినార్ పరిసరాలన్నీ జనం రద్దీతో కిటకిటలాడనున్నాయి. గత నెల నుంచి రంజాన్ మార్కెట్ కొనసాగుతున్నప్పటికీ.. చివరి రోజు మరింత ఊపందుకుంటుంది. కేవలం నగర ప్రజలే కాకుండా చుట్టుపక్కల జిల్లాల ప్రజలు సైతం రంజాన్ మార్కెట్‌ను సందర్శనుండడంతో విపరీతంగా రద్దీ పెరగనుంది. రంజాన్ మార్కెట్‌ను సందర్శించడానికి వచ్చే వారికి ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సంబంధిత అధికారులు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా వాహనాలలో వచ్చే వాహనదారుల సౌకర్యార్థం దక్షిణ మండలం ట్రాఫిక్ పోలీసులు చార్మినార్ పరిసరాలలో 12 ఉచిత పార్కింగ్ స్థలాలను అందుబాటులోకి తెచ్చారు.

ఉచిత పార్కింగ్ సౌకర్యం..

- ఎలాంటి రుసుం లేకుండా ఆరు ఉచితం పార్కింగ్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో వాహనదారులు సంబంధిత అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నారు.
- దీంతో పాటు మోతీగల్లీలోని పాత పింఛన్ పేమెంట్ కార్యాలయ ఖాళీ స్థలాన్ని కూడా తాత్కాలిక పార్కింగ్ కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు.
- పంచ్ మోహల్లా పార్కింగ్‌తో పాటు మోతీగల్లీలోని స్థలం కూడా పార్కింగ్ కోసం అందుబాటులోకి తెచ్చారు.
- అలాగే మోతీగల్లీలోని ఉర్దూ మస్కాన్, ఎస్‌వైజే కాంప్లెక్స్, జీహెచ్ఎంసీ సర్దార్ మహల్ భవనం రోడ్డు, సిటీ కాలేజీ, కుడా స్టేడియం, ముఫీదుల్లానాం గ్రౌండ్, ఖిల్వత్ గ్రౌండ్, ఎంజే బ్రిడ్జి, చార్మినార్ యునానీ ఆసుపత్రి ప్రాంగణం.. ఇలా 12 ప్రాంతాల్లో ఉచితంగా పార్కింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.

డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు..



రంజాన్ మార్కెట్‌తో పాటు పాతబస్తీలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి అధిక సంఖ్యలో వాహనదారులు వస్తుంటారు. వీరందరి సౌకర్యార్థం 12 పార్కింగ్ స్థలాలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా పారింగ్ చేసుకోవచ్చు. ఒక క్రమ పద్ధతిలో వాహనాలను పార్కు చేసుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేశాం. ఎవరైనా అక్రమంగా పార్కింగ్ స్థలాల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మణ్, దక్షిణ మండల ట్రాఫిక్ ఏసీపీ

ఇఫ్తార్ విందు



గోల్కొండ: ఇఫ్తార్ విందు స్థానిక ప్రజల మధ్య సత్‌సంబంధాలు పెంపొందిస్తాయని సాప్ మెడికల్ మెనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నియాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. సాలార్‌జంగ్ కాలనీలోని సాప్ కిడ్నీ సెంటర్‌లో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా సాలార్‌జంగ్ కాలనీతో పాటు కాకతీయ నగర్, టోలిచౌకీ, పరిసర కాలనీల హిందూ, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్తార్ పార్టీలో డాక్టర్ అహ్మద్ ఖాన్‌తో పాటు సాప్ కిడ్నీ సెంటర్ వైద్యులు పాల్గొన్నారు.